## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 147 | volume: 1, Issue:147 | గురువారం 25 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## వైకుంఠ ఏకాదశికి సీఎంను ఆహ్వానించిన ఆలయ ప్రతినిధులు



**హైదరాబాద్ :** ఈ నెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి పుణ్యక్షేత్రాన్ని దర్శించాల్సిందిగా ఆలయ ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని కలిసి ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌తో పాటు ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.నివైకుంఠ ఏకాదశి పర్వదినానికి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు, ఉత్సవాల వివరాలను ఆలయ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లు, ఆలయ సౌకర్యాలపై కూడా ఈ సందర్భంగా సమాచారం అందించినట్లు తెలిపారు.నిముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ భేటీ సౌహార్ద వాతావరణంలో సాగింది. ఆలయ సంప్రదాయాలు, ధార్మిక విశేషాలను అర్చకులు వివరించగా, వైకుంఠ ఏకాదశి ప్రాముఖ్యతను కూడా వారు ప్రస్తావించారు.నియాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా ఉన్న నేపథ్యంలో, వైకుంఠ ఏకాదశి రోజున లక్షలాది భక్తులు తరలివచ్చే అవకాశముందని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టినట్లు వారు తెలిపారు.

## రక్షణ ఖాతాల సేవా ప్రొబేషన్ అధికారులతో రాష్ట్రపతి భేటీ



**న్యూఢిల్లీ :** భారత రక్షణ ఖాతాల సేవకు చెందిన ప్రొబేషన్ అధికారులు ఈ రోజు ద్రౌపది ముర్మును రాష్ట్రపతి భవన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి వారితో మాట్లాడుతూ, రక్షణ సేవలకు సంబంధించిన ప్రధాన లెక్కల మరియు ఆర్థిక అధికారులుగా మీరు కీలకమైన బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు.నిసాయుధ దళాలు ఎదుర్కొనే ప్రత్యేకమైన సవాళ్లు, కష్టాలు, క్షేత్రస్థాయి పరిస్థితులను రక్షణ ఖాతాల సేవా అధికారులు లోతుగా అర్థం చేసుకోవాలని రాష్ట్రపతి సూచించారు. సరిహద్దుల్లో పనిచేసే సైనికుల జీవితం, వారి ఆపరేషన్ అవసరాలు, త్యాగాలు తెలుసుకున్నప్పుడే సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు.నిరక్షణ రంగంలో ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శకత, సమర్థ నిర్వహణ అత్యంత కీలకమని రాష్ట్రపతి స్పష్టం చేశారు. ఖాతాలు చూసే అధికారుల నిర్ణయాలు నేరుగా దేశ భద్రతకు, సైనికుల సామర్థ్యానికి సంబంధించి ఉంటాయని గుర్తుంచుకోవాలని సూచించారు.నిదేశ సార్వభౌమత్వాన్ని కాపాడే సాయుధ దళాలకు మద్దతుగా నిలిచే వ్యవస్థలో రక్షణ ఖాతాల సేవ కీలక స్థంభమని రాష్ట్రపతి అన్నారు. సేవాభావంతో, నిబద్ధతతో, దేశ ప్రయోజనాలను ముందుంచుకొని విధులు నిర్వర్తించాలని ప్రొబేషన్ అధికారులకు ఆమె పిలుపునిచ్చారు.

## కేరళలో వందే భారత్ రైలుకు తప్పిన పెను ప్రమాదం



**తిరువనంతపురం,** కేరళ రాష్ట్రంలో వందే భారత్ రైలుకు తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. రైల్వే పట్టాలపై ఓ ఆటో బోల్తాపడి ఉండడాన్ని గమనించిన లోకో పైలట్ అప్రమత్తంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం నివారితమైంది. ఈ ఘటన తిరువనంతపురం సమీపంలోని అకతుమురి హాల్ట్ స్టేషన్ వద్ద మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మంగళవారం రాత్రి సుమారు 10 గంటల 10 నిమిషాల సమయంలో వందే భారత్ రైలు అకతుమురి హాల్ట్ స్టేషన్‌ను దాటి వేగంగా వెళ్తోంది. అదే సమయంలో రైల్వే ట్రాక్‌పై ఓ ఆటో బోల్తాపడి ఉండడాన్ని లోకో పైలట్ గమనించారు. వెంటనే అత్యవసర బ్రేకులు వేయడంతో రైలు ఆగింది. అయితే వేగం ఎక్కువగా ఉండటంతో బోల్తాపడిన ఆటోను కొన్ని మీటర్ల దూరం వరకు రైలు నెట్టుకెళ్లింది. ఆటోలో ఎవరూ లేకపోవడంతో ఆటోను అక్కడి నుంచి తొలగించలేక అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తేలింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సుధిని అరెస్టు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

# ఇస్రో ‘బాహుబలి’

## మరో చారిత్రక మైలురాయి




**శ్రీహరికోట :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో మరో చారిత్రక ఘనత సాధించింది. తాజాగా ‘బాహుబలి’గా పేరుగాంచిన ఎల్‌వీఎం□3 ఎం6 రాకెట్ ప్రయోగంతో ఇస్రో తన సామర్థ్యాన్ని ప్రపంచానికి మరోసారి చాటింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ప్రయోగం విజయవంతంగా నిర్వహించబడింది. భారత□అమెరికా సంయుక్తంగా చేపట్టిన ఈ మిషన్ ఇస్రో ప్రస్థానంలో కీలక మలుపుగా నిలిచింది. ఒకప్పుడు సైకిల్‌పై రాకెట్లను తీసుకెళ్లి ప్రయోగాలు చేసిన ఇస్రో, తొలి దశల్లో ప్రపంచ దేశాల అవహేళనను ఎదుర్కొంది. చిన్న బరువున్న ఉపగ్రహాలతో మొదలైన ఈ ప్రయాణం, స్వదేశీ పరిజ్ఞానంతో క్రమంగా విస్తరించింది. 50 నుంచి 100 కిలోల బరువున్న ఉపగ్రహాలను మాత్రమే నింగిలోకి పంపగలిగిన ఇస్రో, దశలవారీగా ఎదుగుతూ వేల కిలోల బరువున్న భారీ ఉపగ్రహాలను కూడా కక్ష్యలోకి ప్రవేశపెట్టే స్థాయికి చేరుకుంది. ఈ ఎల్‌వీఎం□3 ఎం6 రాకెట్ ప్రత్యేకత ఏమిటంటే, ఇది ఇస్రో భారీ ప్రయోగ సామర్థ్యాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లింది. గతంలో ఇస్రో రెండు టన్నుల బరువున్న ఉపగ్రహాలను మాత్రమే స్వయంగా ప్రయోగించగలిగేది. అంతకంటే భారీ ఉపగ్రహాల కోసం ఇతర దేశాల సహకారం అవసరమయ్యేది. కానీ ఎల్‌వీఎం□3 వాహక నౌక అభివృద్ధితో నాలుగు టన్నుల బరువున్న ఉపగ్రహాలను స్వదేశంలోనే ప్రయోగించే సామర్థ్యాన్ని ఇస్రో సాధించింది.నిఇప్పుడు ఆ స్థాయిని మరింత దాటుతూ, ఈ రాకెట్‌ను అప్‌గ్రేడ్ చేసి ఏకంగా 6.1 టన్నుల బరువున్న భారీ ఉపగ్రహాన్ని విజయవంతంగా నింగిలోకి మోసుకెళ్లింది. ఈ విజయంతో భారతదేశం అంతరిక్ష రంగంలో స్వావలంబన దిశగా మరో బలమైన అడుగు వేసింది. భారీ ఉపగ్రహ ప్రయోగాల్లో ప్రపంచ స్థాయి సామర్థ్యం సాధించిన ఇస్రో, అంతరిక్ష వాణిజ్యం, సమాచార రంగాల్లో భారత్‌కు కొత్త అవకాశాలను తెరలేపుతోంది. ఇస్రో సాధించిన ఈ ఘనత దేశ యువతకు స్ఫూర్తినిస్తూ, భారత అంతరిక్ష శక్తిని మరో మెట్టు పైకి తీసుకెళ్లిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## పశుపోషకులకు ఊరటగా ప్రభుత్వం చర్యలు



**హుస్నాబాద్:** హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. పశుపోషక రైతులకు ఉపయోగపడేలా ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పశువుల ఆరోగ్యం మెరుగుపడితేనే రైతుల ఆర్థిక పరిస్థితి బలోపేతమవుతుందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.నిఅనంతరం తోటపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మంత్రి, విద్యార్థులతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న పాత పాఠశాల భవనం స్థానంలో నూతన భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యకు ప్రాధాన్యతనిస్తూ మౌలిక వసతులు మెరుగుపరుస్తామని తెలిపారు.నిగ్రామాభివృద్ధిలో భాగంగా తోటపల్లిలో వివో భవనాన్ని మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. స్వయం సహాయక సంఘాలు, గ్రామస్థాయి కార్యకలాపాలకు ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. గ్రామ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.నిఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, గ్రామ సర్పంచ్ బంక లక్ష్మీ, వెటర్నరీ డాక్టర్లు రమేష్, వెంకట్ రెడ్డి, సుకన్యతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## జమ్ము కశ్మీర్‌లో మిలిటరీ క్యాంప్‌లో కాల్పులు



**జమ్ము కశ్మీర్ :** జమ్ము కశ్మీర్‌లోని సాంబా జిల్లాలో ఉన్న మిలిటరీ క్యాంప్‌లో జరిగిన కాల్పుల ఘటనలో ఓ ఆర్మీ అధికారి ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం రాత్రి చోటు చేసుకున్న ఈ ఘటన భద్రతా వర్గాల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. ఘటనపై సమాచారం అందుకున్న అధికారులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. బారి బ్రాహ్మణ ప్రాంతంలోని క్యాంప్‌లో రాత్రి సమయంలో అకస్మాత్తుగా కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఆర్మీకి చెందిన జూనియర్ కమిషన్డ్ అధికారి తీవ్రంగా గాయపడ్డారు. సహచర సిబ్బంది వెంటనే ఆయన్ను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటన వెనుక ఉగ్రవాద కోణం ఉందా లేదా అనేది ఇప్పటికీ స్పష్టత రాలేదని అధికారులు తెలిపారు. అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నామని, క్యాంప్‌లోని భద్రతా ఏర్పాట్లు, అక్కడున్న సిబ్బంది కదలికలను కూడా పరిశీలిస్తున్నామని వెల్లడించారు. మరోవైపు కాల్పుల ఘటన అనంతరం అదే క్యాంప్‌కు చెందిన ఓ జవాన్ కొన్ని ఆయుధాలు, మందుగుండు సామగ్రితో పారిపోయినట్లు సమాచారం అందింది. అతని కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు దర్యాప్తు పూర్తయ్యాక వెల్లడిస్తామని భద్రతా వర్గాలు పేర్కొన్నాయి.

# గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి కృషి చేస్తా...

**–కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి...**

**చేగుంట డిసెంబర్ 24 ( మన వార్త ప్రతినిధి)** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా



ఎన్నుకోబడిన సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులతో మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కార్మిక, ఉపాధి శిక్షణ కర్మాకారాలు, గనుల, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చిట్ చాట్ నిర్వహించారు. చేగుంట మండలంలో రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయన్నీ సందర్శించి ప్రజా ప్రతినిధులతో వివిధ సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు..నినూతన గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు,డిగ్రీ కళాశాల నిర్మాణానికి, గ్రామాల్లో మౌలిక వసతులు, సిసి రోడ్లు, వివిధ అభివృద్ధి పనులపై సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. నినూతనంగా ఎన్నికైన సర్పంచులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగల్ రావు, ఉప సర్పంచ్ రఫిక్, పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు...

**–జిల్లాలో మెరుగైన వైద్య సేవలు కలెక్టర్...**

**–తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులు, రిజిస్టర్లు మైంటైన్ చేయడంలో సిబ్బందికి అవగాహన అవసరం...**

**–పశు వైద్య సేవలు విస్తృత పరచాలి...**

**చేగుంట డిసెంబర్ 24 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలంలో సుడిగాలి పర్యటనలో కలెక్టర్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువైద్యశాలను నితాసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పలు సూచనలు తెలియజేశారు,నిమెదక్ జిల్లాలో గతంలో కంటే భిన్నంగా ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపడ్డయని, తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులు భద్రపరచడంలో, రిజిస్టర్ల నిర్వహణలో సిబ్బందికి అవగాహన అవసరమని, మండలంలో పశు వైద్య సేవలు విస్తృత పరచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. నిచేగుంట మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. తప్పనిసరిగా సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు వైద్య సేవలు అందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, కలెక్టరేట్ కార్యాలయంలో సీసీటీవీ కెమెరాల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరును పర్యవేక్షించడం జరుగుతుందని నిప్రజలందరూ సహకరించి ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు, అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి రూంలో భద్రపరిచిన రికార్డులను పరిశీలిస్తూ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించడం లేదని దీని మీద సిబ్బందికి సరైన అవగాహన లేకపోవడమేనని శిక్షణలు నిర్వహించి అవగాహన పెంపొందించడం ద్వారా నైపుణ్యత కలిగి సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తారని తద్వారా పారదర్శకత రెవెన్యూ లక్ష్యంగా ముందుకు పోతున్నామని చెప్పారు. పశు వైద్యశాలను సందర్శించి పశువులకు అందుతున్న వైద్య సేవలు, టీకాలు నిర్వహణ సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, తాసిల్దార్ శివప్రసాద్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుగ్గిళ్ల గ్రామంలో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు...



**బెజ్జంకి,డిసెంబర్ 24(మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలోని చర్చి లో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమానికి చర్చి నిర్వాహకుల ఆహ్వానం మేరకు గుగ్గిళ్ల గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య, ఉప సర్పంచ్ దుగ్యాని లావణ్య,వార్డు సభ్యులు పంతంగి వెంకటేష్ గౌడ్, దూశెట్టి రాజిరెడ్డి, ర్యాకం అనిత హాజరైన శుభ సందర్భంగా నూతన పాలక వర్గానికి చర్చి నిర్వాహకులు ముందుస్తుగా శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మాట్లాడుతూ ముందస్తుగా గుగ్గిళ్ల గ్రామ సోదర, సోదరిమనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి, ప్రేమా భావాన్ని, సేవాతత్ప రతను,క్షమా గుణాన్ని బోధించిన క్రిస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోష కరమైన రోజు అని,కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ పండుగ వేడుకల జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ వైద్య సేవలు అందించి గుర్తింపు పొందాలి

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ 24** రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్య విద్యను



అభ్యసిస్తున్న విద్యార్థులు ఉత్తమ వైద్య సేవలు అందించి గుర్తింపు పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైట్ కోట్ సెర్మనీ బుధవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వైద్య విద్యార్థులకు వైట్ కోట్ లు అందజేసి అభినందించారు. విద్యార్థులు వద్దకు వెళ్లి వారి ఆసక్తులు, భవిష్యత్ లక్ష్యాన్ని తెలుసుకొని వారితో చర్చించారు. వైద్య కళాశాలలో ఉన్న ఖాళీల భర్తీకి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులకు సమాజంలో మంచి గౌరవం, గుర్తింపు ఉందని వివరించారు. రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులు అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని, జాతీయ స్థాయిలో జిల్లా కళాశాలకు ఖ్యాతి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి అంశాన్ని నేర్చుకోవాలని, భవిష్యత్ లో ఉన్నత వైద్యులుగా గుర్తింపు పొందాలన్నారు. తాము ఎంచుకున్న విభాగంలో మంచి డాక్టర్ గా ఎదగాలని ఆకాంక్షించారు. మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలువాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్, సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సంతోష్ కుమార్, సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తీగుల్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు



**సిద్దిపేట జిల్లా డిసెంబర్ 24, ( మన వార్త ప్రతినిధి )** జగదేవ్ పూర్ మండలంలోనీ తీగుల్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న మేజర్, మైనర్ రిపేర్లను పరిశీలించారు. వాటర్ కనెక్షన్, టాయిలెట్స్ లో ట్యాప్ లీకేజీలు చెక్, చేసుకోవాలని రిపేర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధిలో పూర్తి అయ్యేలా పని చేయించుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. పిఎచ్ సి లోపల ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. అటెండెన్స్ రిజిస్టర్ ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ సిబ్బందిని ఆదేశించారు. ప్రాంగణం బయట చెత్త చెదారం పిచ్చి మొక్కలు తొలగించాలని గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు.

# ఆయిల్ పామ్ అన్ని కాలాలకు అనుకూలం

**–మెరుగైన దిగుబడి అధిక ఆదాయం...**

**–ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**–బోయినపల్లిలో అవగాహన కార్యక్రమం...**

**–సాగు ముందుకు వచ్చిన రైతులు...**




**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ 24** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో ఆయిల్ పామ్ సాగు అన్ని కాలాలకు అనుకూలంగా ఉంటుదని, నాలుగో ఏడాది నుంచి అధిక దిగుబడి.. ఆదాయం వస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పై రైతులకు ఉద్యానవన, వ్యవసాయ, సహకార శాఖా ఆద్వర్యంలో బోయినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా ఆ మండలానికి చెందిన రైతులు తాము ఆయిల్ పామ్ సాగు చేసిన విధానం, పంట ఉత్పత్తి, ఆదాయం, అంతర పంటల సాగు పై తెలియజేసారు. ఆయిల్ పామ్ మొక్కలకు సబ్సిడీ పై ఇచ్చారని, అంతర పంటల సాగు, ఎరువులు, మొక్కల యాజమాన్యానికి ప్రతి ఏడాది డబ్బులు అందించారని వివరించారు.అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. దేశం ప్రతి ఏడాది విదేశాల నుంచి నూనె దిగుమతి చేసుకుంటుందని తెలిపారు. ఆ దిగుమతుల భారం తగ్గించేందుకు, ఆయిల్ పామ్ లో స్వయం సంవృద్ధి సాధించేందుకు ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. జిల్లాలో లోనే ఆయిల్ పామ్ మొక్కల నర్సరీ ఉందని, ప్రభుత్వం ఒక్క మొక్కకు రూ.193 సబ్సిడీ ఇస్తుందని, రైతులు ఒక్కో మొక్కకు కేవలం రూ. 20 చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు సబ్సిడీ పై ఇస్తుందని వివరించారు.ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ఎక్కువ మంది కూలీలు అవసరం లేదని, నిర్వహణ ఖర్చు చాలా తక్కువ అని తెలిపారు. నాలుగో ఏడాది నుంచి దిగుబడి మొదలు అవుతుందని, ప్రస్తుతం ఒక్క టన్నుకు రూ.19 వేలు ఉందని, పంట ఉత్పత్తి విక్రయించేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని వెల్లడించారు. మిగితా అన్ని పంటలతో పోలిస్తే దీని సాగుతో ఎన్నో లాబాలు ఉన్నాయని, అటవీ జంతువుల బాధ ఉండదని, ఇతర పర్యావరణ సమస్యలతో ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. అంతర పంటలుగా కూరగాయలు, ఇతర పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. సాగు చేసేందుకు ఆసక్తి ఉన్న రైతులను ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సందర్శనకు తీసుకువెళ్తామని పేర్కొన్నారు.సాగుకు ముందుకు.అవగాహన సదస్సు ముగిసిన వెంటనే పలువురు రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. వారు ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తామో వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆ రైతులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. రైతులు మండలంలో సాగు చేసిన వారి నుంచి స్ఫూర్తి పొంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తహసిల్దార్ నారాయణరెడ్డి, సర్పంచ్ నల్ల మోహన్, రైతులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ సంబరాల కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన గనులశాఖ మంత్రి వివేక్ గడ్డం వెంకటస్వామి

**సిద్దిపేట జిల్లా,డిసెంబర్ 24,( మన వార్త ప్రతినిధి )** క్రిస్మస్ పండగను పురస్కరించుకొని దౌలతాబాద్ మండల కేంద్రంలోని



ఎస్ వి ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వం నిర్వహించిన క్రిస్మస్ పండుగ సంబరాల కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన గనులశాఖ మంత్రి వివేక్ గడ్డం వెంకటస్వామి, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నిఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమం కోసం ఎప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. ప్రపంచమంతటికి శాంతి, క్షమా గుణాలను అందించిన ఏసుక్రీస్తు ను స్మరించుకుంటూ క్రిస్మస్ పండగలో పాలుపంచుకోవడం నాకు చిన్ననాటి నుండి అలవాటని వాళ్ల ని అనుసరించి క్షమాగుణాన్ని నేర్చుకున్నానని అన్నారు. క్రైస్తవ సోదరులు సంతోషంగా క్రిస్మస్ పండుగను అందరి మధ్య జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా క్రిస్మస్ పండుగను నిర్వహిస్తుందని తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతుందని వాటిలో భాగంగా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు 27 వేలకోట్ల రూపాయలను రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అందించింది అని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను చేపట్టిందని, త్వరలో కొత్త పెన్షన్ లను కూడా అందిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మీ మధ్యలో క్రిస్మస్ పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. అందరు సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఈ క్రిస్మస్ పండుగ సంబరాల కార్యక్రమం ఏర్పాటుచేయడమైనదని తెలిపారు. కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని, ప్రజలను దేవుడు దీవించాలని ఆశించారు. అనంతరం ముఖ్య అతిథులు క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవ సోదరులకు తినిపించారు.నిఈ కార్యక్రమంలో దౌలతాబాద్ సర్పంచ్ అనురాధ రమేష్, పాస్టర్లు, క్రైస్తవులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అమృత్ భారత్ పనులను

## తొందరగా పూర్తి చెయ్యాలని వినతి



**జహీరాబాద్, డిసెంబర్ 24 (మన వార్త):** జహీరాబాద్ రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అమృత్ భారత్ స్టేషన్ పనులు నత్త నడకన జరుగుతున్నాయని, ప్రజా సమస్యలను దృష్టిలో పట్టుకుని స్టేషన్ నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ సౌత్ సెంట్రల్ రైల్వేస్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ కు ఇచ్చిన వినతి పత్రం కోరారు. డిఆర్ఎంఎస్ సిఆర్ జహీరాబాద్ వచ్చిన సందర్భంలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి–పూర్ణ ఎక్స్ ప్రెస్ జహీరాబాద్ లో ఆపాలని, బీదర్ నుండి కల్బుర్గీ వెళుతున్న ట్రైన్ ను జహీరాబాద్ నుండి నడపాలని విన్నవించారు.

## గొర్రెలకు,మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ




**బెజ్జంకి,డిసెంబర్ 24( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల, తిమ్మాయిపల్లి గ్రామాలలో బెజ్జంకి వెటర్నరీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందును పంపిణీనీ వెటర్నరీ డాక్టర్ హరిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా వేస్తున్న టీకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య, ఉపసర్పంచ్ లావణ్య, తిమ్మాయపల్లి సర్పంచ్ ఉప సర్పంచ్,యాదవ సంఘం బెజ్జంకి మండల అధ్యక్షులు మ్యాకల శ్రీకాంత్ యాదవ్,దానబోయిన పోచయ్య,కల్లూరి ప్రభాకర్, చానకొండ సంతు, మ్యాకల రమేష్,వార్డు సభ్యులు రాజు జంగిలి మల్లయ్య, యాదవ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ పర్యవేక్షణ జిల్లా కమిటీ సభ్యుడిగా పెద్ది రాజు



**మందమర్రి, డిసెంబర్ 24 (మన వార్త ప్రతినిధి):**జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ పర్యవేక్షణ కమిటీ సభ్యుడిగా పట్టణానికి చెందిన పెద్ది రాజు ఎన్నికయ్యారు. బుధవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పెద్ది రాజు మాట్లాడుతూ, జిల్లాస్థాయి కమిటీలు సభ్యుడిగా నియమించినందుకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో న్యాయపరమైన నిర్ణయాలు తీసుకుంటానని తెలిపారు.

## నియోజకవర్గంలోని పెండింగ్ పనులు త్వరగా పూర్తిచేయాలి

**-యోజకవర్గంలోని ఏడు మండలాల అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష...**

**సిద్దిపేట జిల్లా డిసెంబర్ 24, ( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సంబంధించిన విద్యా,వైద్య వ్యవసాయ, విద్యుత్ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్,సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో విద్యుత్ సంబంధిత సమస్యలు,యాసంగి పంటల విధానం , యూరియా సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన చర్యలు పాఠశాల మౌలిక వసతులు , మండలాల్లో మెడికల్ క్యాంపులు గ్రామాల్లో ఆరోగ్య పరీక్షలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం ,వ్యవసాయం , మౌలిక సదుపాయాలు, రోడ్లు, విద్యుత్ ,ఇరిగేషన్ పై అంజి శాఖల అధికారులతో మండల స్థాయి నుండి క్షేత్ర స్థాయి వరకు రెండు రోజులు సమీక్షా సమావేశం ఏర్పాటు చేశామన్నారు. వారి దగ్గర నుండి క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకోవడం జరిగిందని,సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. నిపారదర్శకంగా గ్రామీణ ప్రాంతాల వరకు ఈ సేవలు అందించాలని చెప్పడం జరిగిందని, ప్రైమరి హెల్త్ సెంటర్లు ,సబ్ సెంటర్లు బాగా పని చేయాలి..స్టాఫ్ కొరత పై విద్యాశాఖాధికారులతో మాట్లాదారు. వ్యవసాయానికి సంబంధించి 43 రైతు వేదికలు మండల వ్యవసాయ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశామని,ఇరిగేషన్ ట్యాంక్ లో చేపల వేయడం ,సాగే నీరు తదితర అంశాలపై చర్చించారు. ఎంఈవో ల ద్వారా పాఠశాలకు మౌలిక సదుపాయాలు, విద్యుత్ సరఫరాకి సంబంధించిన సమస్యలు వేలాడుతున్న కేబుల్స్ తదితర వాటిపై,మండలాల వారిగా ఎమ్మార్వో , ఎంఈవో, ఎంపిడివో , ఏంఏవో లతో అధికారులు సమన్వయం చేసుకుని సమస్యలపై నివేదిక ఇస్తారన్నారు. మిషన్ భగీరథ తాగునీరు ,రోడ్లు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 10 సంవత్సరాల్లో గత ప్రభుత్వం నియోజకవర్గంలో 250 డబుల్ బెడ్ రూం ఇళ్లు కూడా కట్టలేదని,ఈ సంవత్సరం మేము ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గంలో 3500 మంజూరు చేశామని, మంజూరు అయిన వాళ్ల జాప్యం చేయకుండా ఇల్లు త్వరగా కట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు శివయ్య, నియోజకవర్గ తహసీల్దార్లు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే భరోసా



**పెబ్బేరు.డిసెంబర్ 24 (మన వార్త ప్రతినిధి)**గత నెల కిందట ఎన్ హెచ్ 44 రోడ్డు మీద పెబ్బేరు బైపాస్ దగ్గర తోమలపల్లి గ్రామానికి చెందిన కూలీల ఆటో యాక్సిడెంట్ జరగడంతో ఆటోలో వెళుతున్న కూలీలకు దాదాపుగా 15 మందికి గాయాలు గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ గౌరవ ఎమ్మెల్యేమేఘరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వారికి ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే మెఘా రెడ్డి వారికి ఆర్థికంగా భరోసా ఇచ్చి లక్ష రూపాయల వరకు ఆర్థిక సహాయం అందించారు. నిగాయపడిన కూలీలు మనకు ఇలాంటి నాయకుడు దొరికినందుకు చాలా గర్వపడుతున్నాం ఆపదలో ఆదుకున్న నిజమైన నాయకుడు మన మేఘన్న అని హర్షం వ్యక్తం చేశారుని ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక్ కుమార్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, డైరెక్టర్ రామన్ గౌడ్ఉపసర్పంచ్ రాంబాబు గ్రామ అధ్యక్షులు బోరింగ్ శ్రీనివాసులు. కొనింటి రాముడు. వార్డ్ మెంబెర్స్ ఉమేష్ గౌడ్. గట్టమ్మ. లక్ష్మి,యూత్ అధ్యక్షులు శివకుమార్. అశోక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగిందిలి

## ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్...



**వేములవాడ డిసెంబర్ 24 (మన వార్త )**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..నిలబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు..నివారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కలలు సాకారం అవుతున్నయని అన్నారుడని ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు ..ఇందిరమ్మ ఇళ్లు పథకం వల్ల ప్రజల జీవితాల్లో వెలుగులు పూస్తున్నాయని,ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు..

**చేగుంట డిసెంబర్ 24 ని( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలం అనంతసాగర్ అమనికి చెందిన సుమారు 100 మంది వివిధ పార్టీల డైరెక్టర్లు చైర్మన్లు బిఆర్ఎస్ పార్టీలో చేరారు, పార్టీలో చేరిన వారికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నితెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలిచిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంను సాకారం చేసి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించిందని, ముఖ్యంగా గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారాయని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటిని సమన్వయంగా అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. కరెంటు కష్టాలతో పాటు సాగు, తాగునీటి గోస తీర్చిన రైతు బాంధవుడు కెసిఆర్ అని పేర్కొన్నారు..ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పనిచేసే పార్టీగా బీఆర్ఎస్‌పై విశ్వాసం పెరిగి, ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని ఆయనహర్షం వ్యక్తం చేశారు. అనంతసాగర్ గ్రామ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు కల్పిస్తామని, పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో గ్రామాల్లో సమస్యలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. గ్రామాల్లో కరెంట్ సమస్యలు తీవ్రమై నిరంతర విద్యుత్ సరఫరా లేక రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిఅదేవిధంగా పల్లె దవాఖానలు నిర్వీర్యంగా మారాయని, సరైన వైద్య సేవలు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పారిశుద్ధ్య లోపాలు పెరిగాయని, గ్రామాల్లో తాగునీటి సమస్యలు కూడా రోజు రోజుకుఅధికమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి దిశగా నడిచాయని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య పాలన వల్ల మళ్లీ గ్రామాలు వెనక్కి నెట్టబడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై ధైర్యంగా పోరాడే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, రాజిరెడ్డి,రాజగోపాల్, మహమ్మద్ ఆలీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ హుండీ లెక్కింపు



**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 24, ( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం రోజున అనివేటి మండపంలో హుండీలు లెక్కించడం జరిగిందని ఆలయ ఈఓ పి కిషన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా 3,37,476 రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయం సంగారెడ్డి నుండి పరిశీలకులుగా ఆర్ వెంకట రమణారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ గౌడ్ ఆలయ అర్చకులు తాటికొండ పరమేశ్వర్ సిబ్బంది నీల కుమారస్వామి పున్న హనుమంతు గీకూరు రమేష్ పున్న రాజయ్య వీర రాజు రామక సతీష్ గోమాత సేవా పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ లను ఘనంగా సన్మానించిన
## బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ బృందం



**బెజ్జంకి, డిసెంబర్ 24(మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండంలోని ముత్తన్నపేట, రేగులపల్లి,వడ్లూరు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికైన నూతన సర్పంచ్ లను బెజ్జంకి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చేర్మెన్ పులి క్రిష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ల తో కలిసి నూతన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పుల్ల పోచయ్య, పులి సంతోష్, బోనాల మల్లేషం, బండి పల్లి రాజు, నల్ల చంద్రారెడ్డి, మాతంగి అనిల్, నరసయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యే కేపీఆర్...

**-ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ద్వేయం...**

**చేగుంట డిసెంబర్ 24 ( మన వార్త ప్రతినిధి )**విద్య ద్వారా నే వ్యక్తి జీవితంలో సములమైన మార్పులు జరుగుతాయని కార్మిక శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. నిమెదక్ జిల్లా చేగుంట మండలంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో హాజరయ్యారు. నిఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, విద్య ద్వారానే వ్యక్తులలో సమూల మార్పులు జరుగుతాయి అన్నారు. నిచేగుంట గ్రామపంచాయతీకి కొత్త భవనం, చేగుంట మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. చేగుంట నార్సింగ్ మండలాలకు చెందిన మొత్తం 46 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ని రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలైతున్నాయి అన్నారు. నిఅర్హత గల వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు .ని వచ్చే సంవత్సరానికి నియోజకవర్గానికి మరో 3,500 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నిరాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ని పోయిన విద్యా సంవత్సరానికి 50,000 మంది టీచర్లను భర్తీ చేశామని, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల కరెంటు, సన్న బియ్యం లాంటి మహత్తర కార్యక్రమాల అమలైతున్నై అన్నారు. నిపింఛన్ల పెంపు విషయంలో ముఖ్యమంత్రి నిన్న సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ని త్వరలోనే పింఛన్ల పెంపు కార్యక్రమం మొదలవుతుందన్నారు. నిదుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ నిరుపేదలకు, పేదింటి ఆడపిల్లలకు ఉపయోగపడాలని గత ప్రభుత్వం కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గ్రామాల్లో సర్పంచులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి నిధులు మంజూరు చేయాలని తెలిపారు. నిఇటీవల కురిసిన బారి వర్షాలకు పల్లెల్లో, తండాల్లో రోడ్లు దెబ్బతిన్నాయని, ట్రాన్స్ఫార్మర్ సమస్యలు ,కరెంటు సమస్యలు, మంచినీటి సమస్యలు అంగన్వాడి సమస్యలు ఉన్నాయని, దుబ్బాక నియోజకవర్గం కోసం ప్రత్యక్ష సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రికి వివరించారు. నిమంత్రి వివేక్ వెంకటస్వామి ,శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది. నిఅనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శాలువాతో సత్కరించారు. నిఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, తాసిల్దార్ శివ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఉల్లంపల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం గ్రామపంచాయతీ భవనం ఏర్పాటు చేస్తా

**–ఉల్లంపల్లి నూతన గ్రామ సర్పంచ్ అలవాల శంకర్...**




**సిద్దిపేట జిల్లా డిసెంబర్ 24, ( మన వార్త ప్రతినిధి)**హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా అలువాల శంకర్ ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ ఉల్లంపల్లి గ్రామం సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రధాన సమస్య సుందరగిరి నుండి ఉల్లంపల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదని ఇటు మండల కేంద్రం నుండి గాని ఇటు నియోజకవర్గ కేంద్రం నుండి గాని తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదని స్థానిక మంత్రి పోన్నం ప్రభాకర్ ఆశీస్సులతో రోడ్డు సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తానన్నారు.గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉన్నదని కొత్త గ్రామపంచాయతీ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ కొరకై, మురికి కాలువలు సిసి రోడ్లు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తారన్నారు.గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతాన్ని పెంచుతానన్నారు.పదవ తరగతి వరకు కృషి చేస్తానాన్నారు. ప్రభుత్వ పథకాలు పేదవారికి అర్హులైన వారికి అందేలా చూస్తానన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో ప్రత్యేక నిధులు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తానని తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని, ఉల్లంపల్లి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిస్తానని తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బి.టి.ఆర్ ఫౌండేషన్..

**–వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి...**



**ఇల్లంతకుంట,డిసెంబర్ 24 (మన వార్తా ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి,వల్లంపట్ల గ్రామాల్లో ఆకస్మికంగా మరణించిన కుటుంబాలను పరామర్శించి,ప్రగడ సానుభూతి వ్యక్తం చేసిన బీ.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి.గాలిపల్లి గ్రామంలో కేశవేణి,రాజేశం,వరకొాలు కొాముర‌వ్వ,వల్లంపట్ల గ్రామంలో పండుగ మల్లవ్వ ఆకస్మిక మరణం చెందారు.బి.టి.ఆర్ ఫౌండేషన్ వారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి బుధవారం వారి కుటుంబ సభ్యులకు 50 కేజీలు బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బేంద్రం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా,ఆపదలో మీకు అండగా ఉంటూ సహాయాలను అందిస్తూనే ఉంటాం అన్నారు.ఈ సహాయ కార్యక్రమంలో ఫౌండేషన్ సేవా ప్రతినిధులు గజ్జల శ్రీనివాస్,కేశవేణి భూమేశ్,ఉన్న కోమటిరెడ్డి అనిల్,కేశవేణి శ్రీనివాస్,అప్పాల రాజేశం,బట్టు మల్లేశం,వరకొాలు ఆంజనేయులు,వరకొాలు సంతోష్,పొన్నాల తిరుపతి,కొత్త రాజు,శ్రీరాముల రవి,సందవేణి శేఖర్,కర్ల అరుణ్,జంగిటి బాబూ,అక్కరవేణి శేఖర్,పండుగ ఆంజనేయులు,పండుగ బాబూ,బండికొాప్పుల రాజు కుమార్,బండా బాబూ,కొాండికొాప్పుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవ్ రైస్ మిల్లును ప్రారంభించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 24 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ శ్రీమాన్ రెడ్డి తోపాటు మరో ముగ్గురు కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన మహాదేవ్ రా రైస్ మిల్లును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు, ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయనను రైస్ మిల్ యాజమాన్లు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్ బాగా నడవాలని ఈ ప్రాంత రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ సర్పంచులు శ్రీమాన్ రెడ్డి, రామకృష్ణయ్య, ఎడ్ల కిష్టయ్య, సుధాకర్, నాగమల్లికిషన్ గుప్త, గోలి రమేష్,బబుల్ రెడ్డి, సిర్న శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు


## స్కావెంజర్ల కోసం దరఖాస్తులు ఆహ్వానం



**చేగుంట డిసెంబర్ 24 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా, చేగుంట మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్కావెంజర్స్ గా పనిచేయుటకు ఆసక్తి గల వారిని ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించనైనది. ఈ స్కావెంజర్స్ నియమాకానికి ఏడవ తరగతి చదివిన మహిళలు ఎవరైనా సరే ఈ నెల 29 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని స్కూల్ యజమాన్యం స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి తెలిపారు.

## సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా మహేందర్ సింగ్...

**నార్సింగి డిసెంబర్ 24 ( మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా శంఖాపూర్ తాండా సర్పంచ్ నేనావత్ మహేందర్ సింగ్ ను మండల కేంద్రం లో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా వల్లూరు సర్పంచ్ పిప్పిరి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి గా కొండాపురం బాగ్య లక్ష్మీ రాజా గౌడ్, కార్యదర్శి శేరిపల్లి సర్పంచ్ బండారి సంతోష గోండా స్వామి, కోశాధికారి జప్తి శివునూరు సర్పంచ్ నరసింహులు, సలహాదారుగా పెద్ద తండా సర్పంచ్ దుశాని ఛత్రియా నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మహేందర్ సింగ్ మీడియా తో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నార్సింగి సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని గ్రామాల సర్పంచులను కలుపుకుని మండల అభివృద్ధి లో ముందుకు సాగుతానని అన్నారు. దుబ్బాక శాసనసభ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంత్ రావు ఆశీస్సులతో, సహకారం తో అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి ఉప సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలరాజు గౌడ్, గోండా స్వామీ, సంపత్ రెడ్డి, అంచనూరి రాజేష్, రాజేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొని నూతన ఫోరం కు శుభాకాంక్షలు తెలిపారు.




## నట్టల నివారణ మందులను అందజేసిన పశు వైద్యాధికారి...



**నార్సింగి డిసెంబర్ 24 ( మన వార్త ప్రతినిధి)** ప్రభుత్వం ఉచితంగా అందించే నట్టల మందుతో సన్న జీవాలలో ఆరోగ్య పరిపుష్టి లభిస్తోందని మండల పశు వైద్యాధికారి సుధాకర్ దేశముఖ్ అన్నారు. మండల పరిధి లోని భీం రావు పల్లి, వల్లూరు గ్రామాలలో బుధవారం ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని మండల పశు వైద్యాధికారి వల్లూరు గ్రామ సర్పంచ్, భీం రావు పల్లి సర్పంచ్ జనార్ధన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ ఉచిత నట్టల ముందు పంపిణీ కార్యక్రమం మండల వ్యాప్తంగా వివిధ తేదీలలో నిర్వహిస్తామని తెలిపారు. నర్సపల్లి లో డిసెంబర్ 25, నార్సింగి 26, జప్తి శివునూరు 27, శంఖాపూర్ 29, వల్లభాపూర్ 30, శేరిపల్లి 31, కాసులాపూర్ లో జనవరి 1 నాడు నిర్వహిస్తామని తెలిపారు. మండల పరిధిలోని సన్న జీవాల( గొర్రెలు, మేకలు) రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బుధవారం వల్లూరు, భీం రావు పల్లి గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమం లో 470 మేకలకు నట్టల ముందు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో భీం రావు పల్లి ఉప సర్పంచ్ గరిజల మనోహర్, వల్లూరు ఉప సర్పంచ్ మిర్దొడ్డి రేఖ, ఎల్.ఎస్.ఏ శ్రీనివాస్, గోపాల మిత్ర ఫజల్, ఓ.ఎస్ స్వామి, మధు, బాబు, రైతులు కుమార్, నరసయ్య, సురేష్, మణెమ్మ, బాబు, బలరాం మంజుల పాల్గొన్నారు.

## సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 09 మందికి 94,000/- రూపాయల జరిమానా



**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 24, ( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 09 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి, ముందు హాజరుపరచగా విచారణ చేసి 09 మందికి ₹94,000/- రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడ్డ వారికి పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ధాన్యం కొనుగోలు కమీషన్ చెక్కులు అందించిన విప్, ఇంచార్జి కలెక్టర్

**–రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు పంపిణీ...**



**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ – 24** జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసిన ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు కమీషన్ చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పంపిణీ చేశారు. జిల్లాలో ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఖరీఫ్ 2023–24 సీజన్ లో ధాన్యం కొనుగోలు చేయగా, ఇంకా 30 శాతం కమీషన్ రూ. 1,90,73,487, అలాగే రబీ సీజన్లో 2023– 24 లో 2,62,446 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. 100 శాతం కమిషన్ రూ. 7,86,91,920 విలువైన చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పంపిణీ చేశారు. మొత్తం రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఎం రజిత, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, డీసీఎంఎస్ ఇంచార్జి శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గాన్ని సన్మానించిన 14 వ వార్డ్ మెంబర్ ఆకుల సుఖేందర్, ఎన్జీవోస్ కాలనీ వాసులు...



**చేగుంట డిసెంబర్ 24 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా, చేగుంట మండలం, చేగుంట పట్టణ కేంద్రంలో నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఎన్జీవోస్ కాలనీవాసులు వారిని హృదయపూర్వక ఆహ్వానించి ఘనంగా సన్మానించడం అయినది. మొదటగా కాలనీవాసులు సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ లను శాలువాతో సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. తనంతరం ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫీక్, 14 వార్డ్ సభ్యులు లను కూడా శాలువాతో సన్మానం చేసి జ్ఞాపికను అందజేసినారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు సభ్యుడు అయినటువంటి ఆకుల సుఖేందర్ మాట్లాడుతూ మా కాలనీలో సరైనటువంటి సిసి రోడ్లు మోరి ల నిర్మాణం కోసం, నీటి వసతులకు సర్పంచ్ తో కలిసి కలిసికట్టుగా కాలనిని అభివృద్ధి చేస్తానని తెలిపినారు. ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ చేగుంట గ్రామ ప్రజలను ఇబ్బంది పెడుతున్న కోతులు ముఖ్యంగా మహిళలు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారని కావున కోతులను పట్టిస్తానని మాట ఇచ్చినారు. సర్పంచ్ సంద్రగు స్రవంతి సతీష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ కాలనీవాసులు అందరూ పాల్గొన్నారు.


## పేరుకే పెద్ద మండలం..అభివృద్ధి ఎక్కడ..?

**–సామాజిక ఉద్యమకారుడు సావనపెల్లి రాకేష్...**



**ఇల్లంతకుంట,డిసెంబర్ 24 (మన వార్త ప్రతినిధి):**సామాజిక ఉద్యమకారుడు,ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామానికి చెందిన సావనపెల్లి రాకేష్ బుధవారం ఇల్లంతకుంట మండల అభివృద్ధి సమస్యలపై ఆవేదన వ్యక్తం చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా అతిపెద్ద మండలమైన ఇల్లంతకుంటలో ప్రభుత్వాలు మారుతున్నా,అభివృద్ధికి ప్రత్యేకమైన శ్రద్ధ చూపడంలేదని,ఇది ప్రజలకు,యువతకు,క్రీడాకారులకు అనేక ఇబ్బందులు కలిగిస్తున్నట్టు రాకేష్ తెలిపారు,ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ మండలంలోని రహీంఖాన్ పేట,అనంతారం,వల్లంపట్ల,ఒగులాపూర్ మార్గాల్లో రోడ్ల పరిస్థితి చాలా దురస్థితిలో ఉంది.బస్సులో ప్రయాణిస్తున్న ప్రజలు,మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా,ఈ రోడ్ల మరమ్మత్తు,అభివృద్ధికి పట్టించుకోవడం లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అయితే ఇల్లంతకుంటలో డిగ్రీ కళాశాల లేకపోవడం కారణంగా యువత ఉన్నత చదువులు పూర్తిచేయలేక భవిష్యత్తు కోల్పోతున్నారు.అలాగే,మండల స్థాయి క్రీడామైదానం (మినీ స్టేడియం) లేకపోవడం క్రీడాకారులు,యువకులు ఎదుర్కొంటున్న సమస్య అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా,తక్షణమే స్థానిక మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వీటిపై దృష్టి సారించి ఇల్లంతకుంట మండల కేంద్రం నుండి అనంతారం,రహీంఖాన్ పేట,వల్లంపట్ల,ఒగులాపూర్ మార్గాల్లో రోడ్డు వెంటనే మరమ్మత్తు చేసి తార్ రోడ్డు ఏర్పాటు చేయాలని,ఇల్లంతకుంటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని,మండల స్థాయి మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మండల ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ “ఈ నెల డిసెంబర్ 26 నుండి జనవరి 26 వరకు నెల రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు,నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు”, రాజకీయ పార్టీలకు అతీతంగా తాజా,మాజీ ప్రజాప్రతినిధులు,యువకులు,విద్యార్థులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నాణ్యతలేని వస్తువులను విక్రయించడం నేరమే



**–టీబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, రాజలింగు మోతె...**

**మంచిర్యాల డిసెంబర్ 24 (మన వార్త ప్రతినిధి):**నాణ్యతలేని వస్తువులను విక్రయించడం నేరమని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజలింగు మోతె తెలిపారు. బుధవారం జాతీయ వినియోగాల హక్కుల దినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నినేటి పరిస్థితుల్లో వినియోగదారులు నిర్లక్ష్యానికి గురైతే తప్పనిసరిగా మోసపోతున్నారనీ, నకిలీ వస్తువులు, తప్పుడు ప్రకటనలు, అధిక ధరలు, లోపభూయిష్ట సేవలు ప్రజల జీవనంపై తీవ్ర దుష్ప్రభావంనిచూపుతున్నాయన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజలను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యాపారులు ఉద్దేశపూర్వకంగా మోసాలు చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్ ఇవ్వకపోవడం, అసలు ధరను దాచడం, నాణ్యతలేని వస్తువులు విక్రయించడం నేరమేనని, వినియోగదారులు ఇప్పటికైనా మేల్కొనాలనీ ఆయన సూచించారు. బిల్ లేకుండా ఒక్క రూపాయి ఖర్చు చేయవద్దనీ, ఉత్పత్తి వివరాలు, గడువు తేదీలు, ధరలు పరిశీలించకుండా కొనుగోలు చేయవద్దనీ, మోసానికి గురైతే భయపడవద్దు ఫిర్యాదు చేయడం ద్వారా నష్టపరిహారాన్ని కోరవచ్చని ఆయన తెలిపారు.

# ముందస్తుగా గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు



**–గుగ్గిళ్ల గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య...**

**బెజ్జంకి, డిసెంబర్ 24( మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండంలోని గుగ్గిళ్ల గ్రామ ప్రజలకు గుగ్గిళ్ల సర్పంచ్ మల్లయ్య క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపి, ప్రేమా, సేవా, క్షమా గుణాలను బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత ఆనందకరమైనదని, పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## గ్రామ సమస్యలపై మంత్రికి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ సాయికుమార్ గౌడ్...



**చేగుంట డిసెంబర్ 24ని( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలం వడియారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు కార్మిక శాఖ మంత్రి జి వివేక్ వెంకటస్వామి కి వడియారం గ్రామంలో ఉన్న సమస్యల గురించి వినతి పత్రం ఇచ్చారు. మంత్రి స్పందించి మీరు కోరిన వి అన్ని అతి తొందరలోనే మంజూరు చేయిస్తాను అని హామీ ఇచ్చారు. నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయికుమార్ గౌడ్ ఉప సర్పంచ్ నాగరాజు వార్డు సభ్యులు పాల్గొనడం జరిగినది.

# నూతన ప్రజాప్రతినిధులను సన్మానించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్...



**ఇల్లంతకుంట,డిసెంబర్ 24 (మన వార్త ప్రతినిధి):**కరీంనగర్‌లో బీజేపీ పార్టీ కార్యాలయంలో బుధవారం నూతనంగా ఎన్నికైన ఇల్లంతకుంట మండలం సర్పంచ్,ఉపసర్పంచ్,మరియు వార్డు మెంబర్లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయక మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ మద్దతుతో గెలిచిన గూడెపల్లి సర్పంచ్ గూడెల్లి స్వప్న,భాస్కర్ వెంకట్రావుపల్లి ఉపసర్పంచ్,అనగోని అవినాష్ గౌడ్,ముస్కాన్ పేట ఉపసర్పంచ్ దాసరి లావణ్య–శ్రీనివాస్,గుడెపుపల్లి ఉపసర్పంచ్ కొట్టే తిరుపతి,మరియు ఇల్లంతకుంట మండలంలోని వివిధ గ్రామాల 30 వార్డు సభ్యులను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సన్మానించి,అభినందనలు తెలిపారు.కేంద్ర మంత్రివర్యు సంజయ్ కుమార్ వారు పార్టీ విజయాలను ఎగురవేసి,భవిష్యత్తులో ప్రజా సంక్షేమం,అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్,మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా వనపట్ల ప్రభాకర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**–ఉపసర్పంచుల హక్కుల కోసం పోరాడుతా..**

**ప్రభుత్వ విప్ సహకారంతో సమస్యలు పరిష్కరిస్తా:** ప్రభాకర్ రెడ్డి.నివేములవాడ అర్బన్ మండలంలోని మారుపాక రోడ్డు సమీపంలో గల రెడ్డి సంఘం భవనంలో బుధవారం ఉపసర్పంచుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేములవాడ అర్బన్ మండల ఉపసర్పంచుల ఫోరమ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరమ్ గౌరవ అధ్యక్షుడిగా అనుపురం ఉపసర్పంచ్ వనపట్ల ప్రభాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, మిగిలిన కార్యవర్గ సభ్యులను కూడా ఏకాభిప్రాయంతో ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా పండుగ శంకరయ్య, బెజుగం మహేష్, ప్రధాన కార్యదర్శిగా మచ్చ శేఖర్, సహాయ కార్యదర్శిగా పండుగ శ్రీనివాస్, సలహాదారుడిగా వేముల నాగరాజు, అధికార ప్రతినిధిగా నాగారపు కొమురవ్వ మరియు కోశాధికారిగా సిలువేరి ప్రశాంత్ నియమితులయ్యారునిఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వనపట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందిస్తున్న ఉపసర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యమని ప్రకటించారు. పంచాయతీల అభివృద్ధిలో ఉపసర్పంచుల పాత్ర కీలకమని, వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, అర్బన్ మండలాన్ని జిల్లాలోనే ఆదర్శంగా నిలుపుతానని హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలేవైనా ఉంటే నేరుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ౹ఈ ఎన్నిక పట్ల మండలంలోని ఉపసర్పంచులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జీవోను సవరించాలి

**–అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి...**

**–జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి ...**

**–ఈనెల 27న జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమాలు నిటీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా...**




**వేములవాడ డిసెంబర్ 24 (మన వార్త )**అర్హులైన ప్రతి జర్నలిస్టుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు దక్కేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతగిరి రిజర్వాయర్ వద్ద బుధవారం యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశ ప్రారంభంలో వివిధ కారణాలవల్ల ఇటీవల మరణించిన జర్నలిస్టులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం లాయక్ పాషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని ,మీడియా అకాడమీ ను డిమాండ్ చేశారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 252 ద్వారా జర్నలిస్టులకు తీరని నష్టం వాటిల్లుతుందని వెంటనే ప్రభుత్వం జీవో ను సవరించాలని కోరారు. లేనియెడల ఈనెల 27న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులను ఏకం చేసి నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం అల్లం నారాయణ నేతృత్వంలోని టీయూడబ్ల్యూజే సంఘం ఎల్లప్పుడూ పోరాటం చేసిందనీ, రాబోయే రోజుల్లో జర్నలిస్టుల పక్షాన ఉద్యమాలు చేస్తుందని భరోసా ఇచ్చారు. యూనియన్ సభ్యులకు టియుడబ్ల్యూజే హెచ్ 143 ఐడి కార్డులను అందజేశారు. మండలాల వారిగా సంఘ బలోపేతం ,సభ్యుల సంక్షేమశీ, హక్కుల సాధన కోసం కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా టెంజు అధ్యక్షులు ఇరుకుల్ల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి అజీమ్ లతోపాటు జిల్లా కార్యవర్గం సభ్యులు, ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజు, గుర్రాల మోహన్, శ్రీనివాస్ ,పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ సమస్యలకు పరిష్కారం..

**–ఉద్యోగులకు ఊరట కలిగించే కొత్త మార్గదర్శకాలు...**




**హైదరాబాద్** పెన్షన్ విరాళాల విషయంలో ఎన్నాళ్లుగా ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్న సమస్యలకు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. తప్పుగా చెల్లించబడిన లేదా పూర్తిగా చెల్లించని పెన్షన్ విరాళాలను సరిదిద్దేందుకు కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. పెన్షన్‌కు అర్హత లేని ఉద్యోగుల పేరుతో యజమానులు పెన్షన్ నిధులు జమ చేయడం, అర్హత ఉన్న ఉద్యోగుల విషయంలో మాత్రం పెన్షన్ విరాళాలు చెల్లించకపోవడం వంటి లోపాలు ఎక్కువగా నమోదవుతున్నాయని సంస్థ గుర్తించింది. ఈ కారణంగా ఉద్యోగుల పెన్షన్ క్లెయిమ్‌ల ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుందని పేర్కొంది.నికొత్త మార్గదర్శకాల ప్రకారం అర్హత లేని ఉద్యోగుల కోసం పొరపాటున జమ చేసిన పెన్షన్ మొత్తాన్ని తిరిగి లెక్కించనున్నారు. ఆ మొత్తానికి సంబంధించి సంస్థ ప్రకటించిన వడ్డీని కూడా కలిపి సరిచేస్తారు. మినహాయింపు లేని సంస్థల విషయంలో పెన్షన్ ఖాతాలో ఉన్న మొత్తం భవిష్య నిధి ఖాతాకు బదిలీ చేసి, ఉద్యోగి సేవా రికార్డు నుంచి పెన్షన్ సేవను తొలగిస్తారు. మినహాయింపు పొందిన సంస్థల విషయంలో వడ్డీతో సహా తప్పుగా జమ చేసిన మొత్తాన్ని సంబంధిత భవిష్య నిధి ట్రస్ట్ ఖాతాకు బదిలీ చేస్తారు. అలాగే ఉద్యోగి ఖాతాలో నమోదైన తప్పు పెన్షన్ సేవను రద్దు చేస్తారు.నిఇక పెన్షన్‌కు అర్హత ఉన్న ఉద్యోగులను పొరపాటున పథకం నుంచి మినహాయించిన సందర్భాల్లో వడ్డీతో సహా చెల్లించాల్సిన పెన్షన్ విరాళాలను లెక్కించి పెన్షన్ ఖాతాలో జమ చేస్తామని సంస్థ స్పష్టం చేసింది. మినహాయింపు లేని సంస్థల విషయంలో ఈ మొత్తాన్ని భవిష్య నిధి ఖాతా నుంచి పెన్షన్ ఖాతాకు బదిలీ చేస్తారు. అనంతరం ఉద్యోగి సేవా కాలంలో పెన్షన్ విరాళాలు చెల్లించని సమయాన్ని కూడా కలిపి రికార్డులను నవీకరిస్తారు. మినహాయింపు పొందిన సంస్థల విషయంలో సంబంధిత భవిష్య నిధి ట్రస్ట్ వడ్డీతో సహా పెన్షన్ మొత్తాన్ని లెక్కించి నేరుగా సంస్థ పెన్షన్ ఖాతాకు బదిలీ చేస్తుంది.నిఖచ్చితమైన లెక్కలు, పారదర్శకత కోసం అవసరమైన చోట వాస్తవ నిధుల బదిలీ తప్పనిసరిగా జరుగుతుందని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ స్పష్టం చేసింది. ఈ కొత్త మార్గదర్శకాలతో పెన్షన్ క్లెయిమ్‌లలో ఉన్న గందరగోళం తొలగి, ఉద్యోగులకు న్యాయం జరిగే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# 2026లో మొబైల్ రీఛార్జ్ ధరల పెంపు తప్పదా?

**–వినియోగదారులకు న్యూ ఇయర్ షాక్!**




**హైదరాబాద్** కొత్త ఏడాది ప్రారంభంతోనే దేశవ్యాప్తంగా మొబైల్ వినియోగదారులకు భారీ ఆర్థిక భారం పడే సూచనలు కనిపిస్తున్నాయి. 2026లో మొబైల్ రీఛార్జ్ ప్లాన్‌ల ధరలు 16 నుంచి 20 శాతం వరకు పెరిగే అవకాశముందని మార్కెట్ నివేదికలు చెబుతున్నాయి. రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి ప్రధాన టెలికాం సంస్థలు తమ ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను సవరించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.నిటెలికాం కంపెనీలు సగటు వినియోగదారు ఆదాయం పెంచుకోవడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంటున్నాయి. గతంలో 2024 జూలైలో ఒకసారి ధరలు పెరిగిన నేపథ్యంలో, రెండేళ్ల వ్యవధిలోనే మరోసారి రేట్ల పెంపు రావడం వినియోగదారుల్లో ఆందోళనకు దారి తీస్తోంది. ముఖ్యంగా 5జీ సేవలు వినియోగిస్తున్న వారికి ఈ ధరల పెంపు మరింత భారంగా మారనుంది.నినివేదికల ప్రకారం, ఎయిర్‌టెల్‌లో 28 రోజుల అన్‌లిమిటెడ్ 5జీ ప్లాన్ ధర రూ.319 నుంచి రూ.419 వరకు పెరిగే అవకాశం ఉంది. అదే విధంగా రోజుకు 1.5 జీబీ డేటా కలిగిన జియో ప్లాన్ ప్రస్తుతం ఉన్న రూ.299 నుంచి రూ.359కు చేరవచ్చని అంచనా. అలాగే రూ.349 ధర ఉన్న 28 రోజుల 5జీ ప్లాన్ రూ.429కు పెరగొచ్చని చెబుతున్నారు. దీని వల్ల వినియోగదారులు నెలకు అదనంగా రూ.80 నుంచి రూ.100 వరకు ఖర్చు చేయాల్సి రావచ్చు.నివొడాఫోన్ ఐడియా విషయానికి వస్తే, 28 రోజుల చెల్లుబాటు గల రోజుకు 1 జీబీ డేటా ప్లాన్ ధర రూ.340 నుంచి రూ.419కి పెరిగే సూచనలు ఉన్నాయి. అలాగే 56 రోజుల పాటు రోజుకు 2 జీబీ డేటా కలిగిన ప్లాన్ రూ.579 నుంచి రూ.699 వరకు చేరే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.నిఈ రేట్ల పెంపు అమల్లోకి వస్తే, సాధారణ వినియోగదారులపై స్పష్టమైన ప్రభావం చూపనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కొత్త ఏడాదిలోనే మొబైల్ ఖర్చులు పెరగడం కుటుంబ బడ్జెట్‌పై అదనపు భారంగా మారనుంది.

# నెయ్యి అరటిపండు కలిపి తింటే!



నెయ్యి,అరటిపండు వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఈ రెండిరటిని కొంచెం పంచామృతంలో వినియోగిస్తూ ఉంటారు. చాలామంది ఈ రెండిరటిని తినడానికి ఎక్కువగా ఆసక్తిని చూపిస్తూ ఉంటారు.రెండిరటిలోనూ శరీరానికి కావాల్సిన అన్ని పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీన్ని తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. అరటిపండులో విటమిన్ సి, బి–6, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.అరటిపండు తినడం వల్ల శరీరానికి తగినంత ప్రొటీన్లు, పీచు పదార్థాలు, విటమిన్లు అందుతాయి, శారీరక బలహీనతలను కూడా దూరం చేస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి నెయ్యి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. దీన్ని ఉపయోగించడం వల్ల వైరస్, ఫ్లూ, దగ్గు, జలుబు వంటి వాటి నుంచి రక్షణ లభిస్తుంది. అరటిపండు, నెయ్యి కలిపి తినడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. అరటిపండు, నెయ్యి తినడం వల్ల కడుపుకు మేలు జరుగుతుంది. అరటిపండును నెయ్యితో కలిపి తింటే పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. పీచుతో కూడిన అరటిపండు, నెయ్యి కలిపి తీసుకుంటే ఉదర వ్యాధులు నయమవుతాయి. గ్యాస్, మలబద్ధకం, అసిడిటీ వంటి సమస్యల నుండి ఉపశమనం పొందుతుంది.అలాగే ఈ అరటిపండు, నెయ్యి తింటే బరువు పెరుగుతారు. స్లిమ్ బాడీని దృఢంగా, ఆకృతిలో ఉంచుకోవాలంటే అరటిపండు, నెయ్యి కలిపి తినండి. అరటిపండు, నెయ్యిలో ప్రొటీన్లు ఎక్కువగా ఉండటం వల్ల కండరాలకు బలం చేకూరుతుంది.

# రాత్రిపూట అన్నం తింటున్నారా..?



మనం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎన్నో రకాల ఆహార పదార్థాలు,పానీయాలు, పండ్లు తీసుకుంటూ ఉంటాము. ఇవన్నీ ఎన్ని తిన్నా కూడా కనీసం ఒక్క పూట అయినా సరే అన్నం తినందే ఆరోజు తిన్నట్టు అనిపించదు.అన్నం లేదంటే ముద్ద గోబీ రైస్, ఫ్రైడ్ రైస్ లాంటివి ఇలా ఏదో రూపంలో మనం అన్నాన్ని తీసుకుంటూ ఉంటాం.. ఆహారంలో భాగంగా అన్నం తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కానీ అన్నాన్ని అధికంగా తినడం వల్ల, మరీ ముఖ్యంగా రాత్రి పూట అన్నం తినడం వల్ల, అనేక ఇబ్బందులు కలుగుతాయట. రాత్రి పూట అన్నం తినడం వల్ల జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్స్ వచ్చే ప్రమాదం ఉంది. అన్నంలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండటం వల్ల ఆ ఆహారాన్ని రాత్రిపూట తీసుకోవడంతో ఊబకాయం సమస్య పెరుగుతుంది. రాత్రి పూట మనం తీసుకున్న ఆహారం జీర్ణం కాక కూడా అనారోగ్య సమస్యలు వస్తాయి. అంతేకాదు ఆస్తమాతో బాధపడే వారు రాత్రి పూట అన్నం తినడం వల్ల, వారు మరింత ఆస్తమా సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది. అదేవిధంగా రాత్రి పూట అన్నం తినడం వల్ల డయాబెటిస్ పెరిగే అవకాశం ఉంటుంది. రాత్రి పూట అన్నం తినే వారిలో రక్తంలో చక్కెర స్థాయిలు చాలా ఎక్కువగా ఉంటాయి. మధుమేహ బాధితులుగా మారకూడదు అనుకుంటే, లేదా మధుమేహం నియంత్రించాలి అనుకుంటే రాత్రిపూట అది తినకూడదు. రాత్రి ఆలస్యంగా అన్నం తిన్నా అనారోగ్య సమస్యలు వస్తాయి. రాత్రి అన్నం తిన్న తర్వాత వెంటనే నిద్రపోతే శ్వాసకోస వ్యవస్థ పై పడుతుంది. ఫలితంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తుతుంది. రాత్రి పూట అన్నం తినడం వల్ల సోమరితనం, బద్ధకం పెరుగుతుంది. ఇది మన దినచర్య పై కూడా ప్రభావాన్ని చూపిస్తుంది. రాత్రిపూట అన్నం తినడం వల్ల కార్బోహైడ్రేట్లు పెరుగుతాయి. శరీరంలో అదనంగా కార్బోహైడ్రేట్లు పెరగడం వల్ల, కొవ్వు పేరుకుపోవడం వల్ల ఎముకలు బలహీనంగా మారతాయి. అందుకే బరువు తగ్గాలి అనుకున్నా, డయాబెటిస్ నియంత్రణలో ఉండాలి అనుకున్నా రాత్రి పూట అన్నం తినడం మంచిది కాదు..

# జిలేబి ప్రయోజనాలు..



మామూలుగా జిలేబి పేరు వినగానే చాలామందికి నోట్లో నీరు ఊరుతూ ఉంటాయి. ముఖ్యంగా మనకు తిరునాళ్ల సమయంలో ఎక్కువగా ఈ జిలేబి లనే మనకు అమ్ముతూ ఉంటారు. ఇవి మనకు రకరకాల కలర్ లలో లభిస్తూ ఉంటాయి.చూడడానికి చాలా టెంప్టింగ్ గా అలాగే చాలా తీపిగా ఉండే ఈ జిలేబి తినడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి అంటున్నారు ఆరోగ్య నిపుణులు.. మరి జిలేబి వల్ల ఎలాంటి కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. మనిషికి వాతంద్వారా మైగ్రేన్, తలనొప్పి వంటి సమస్యలు ఎదురవుతాయి. జిలేబీ, రబ్రీ కలిపి తినడం వల్ల శరీరంలో ఉండే కఫం పోతుంది. ఈ నియంత్రణతో శరీరంలో ఉండే వాత దోషాన్ని సులువుగా భారతీయులకు ఆహారం, పానీయాలు అంటే ఎంతో ఇష్టమని తేలింది. దేశ ప్రజలు ముఖ్యంగా జిలేబీ తినడానికి ఇష్టపడతారు. మన జాతీయ తీపిగా జిలేబీని పరిగణిస్తారు. జలేబీ, రబ్డీ కలయిక అనేక ఖరీదెఎన తీపి పదార్థాల రుచిని కలిగి ఉంటుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో జిలేబీ–రబ్డీ తినమని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. మైగ్రేన్ తలనొప్పిని పోగొట్టడంలో ఇది చాలా ప్రభావాన్ని చూపిస్తున్నట్లు తేలింది. శరీరంలో వాత దోషం తొలగిన వెంటనే మైగ్రేన్ వంటి వ్యాధులు దూరమవుతాయి. మన శరీరంలో వాత దోషం వల్ల అనేక నాడీ సంబంధిత రుగ్మతలు తలెత్తుతాయి. దీనివల్లే నాడీ వ్యవస్థలో అసౌకర్యం కలుగుతుంది. జిలేబీని తీసుకోవడంద్వారా బెల్ పాల్సీ, హై టెన్షన్, అల్జీమర్స్, స్ట్రోక్ వంటి వ్యాధుల నుండి బయట పడటానికి అవకాశం ఉంటుంది. రెండు మూడు వారాల పాటు సూర్యోదయానికి ముందు రబ్రీ–జలేబీని నిరంతరం తినడం వల్ల శరీరంలోని వాత దోషం నుండి బయటపడవచ్చు. పాలు, జిలేబీ కలిపి తీసుకోవడంవల్ల శృంగార సామర్థ్యం పెరుగుతుంది. కరుకుదనం, దురదను నివారిస్తుంది. పాలల్లో నానబెట్టిన జిలేబీవల్ల ఆస్తమా, జలుబు లాంటి శ్వాసకోశ వ్యాధులు నయమవుతాయి. బరువు పెరగాలనుకునేవారు ఉదయం గ్లాసు పాలలో నెయ్యితో చేసిన జిలేబీని తీసుకుంటే సులువుగా బరువు పెరుగుతారు. వేడి వేడి పాలల్లో జిలేబీని నానబెట్టి తినడంవల్ల జల్లు, దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. జిలేబీలోని తీపి ఆందోళన, ఒత్తిడిని దూరం చేస్తుంది. ఇందులో ఎన్నో రకాల పోషకాలు కూడా లభిస్తాయి.

# స్పామ్ కాల్స్‌కు చెక్..




దేశవ్యాప్తంగా ఫోన్ వినియోగదారులను వేధిస్తున్న స్పామ్ కాల్స్, మోసపూరిత ఫోన్‌లకు చెక్ పెట్టేందుకు కేంద్ర టెలికాం నియంత్రణ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఇన్‌కమింగ్ కాల్ వచ్చినప్పుడు కేవలం ఫోన్ నంబర్ మాత్రమే కాకుండా, కాల్ చేసిన వ్యక్తి పేరు కూడా మొబైల్ స్క్రీన్‌పై స్పష్టంగా కనిపించే విధానాన్ని అమలు చేయనుంది. ఈ కొత్త వ్యవస్థ ద్వారా మోసగాళ్లు, నకిలీ కాల్స్‌ను సులభంగా గుర్తించే అవకాశం వినియోగదారులకు కలగనుంది.నిఈ విధానం నెట్‌వర్క్ స్థాయిలో పనిచేస్తుంది. కాల్ వచ్చిన వెంటనే టెలికాం ఆపరేటర్ వద్ద ఉన్న కేవైసీ వివరాల ఆధారంగా కాలర్ పేరు తీసుకుని రిసీవర్ ఫోన్‌లో చూపించనుంది. అంటే ఎలాంటి అదనపు యాప్‌లు ఇన్‌స్టాల్ చేసుకోవాల్సిన అవసరం ఉండదు. ఇప్పటివరకు చాలామంది యూజర్లు థర్డ్ పార్టీ యాప్‌లపై ఆధారపడాల్సి వచ్చేది. అయితే కొత్త విధానంలో అధికారికంగా ధృవీకరించిన వివరాలే చూపించబడతాయి.నిఇటీవలి కాలంలో బ్యాంకు అధికారులమని, పోలీసులమని, ప్రభుత్వ శాఖల పేర్లతో ఫోన్ చేసి ప్రజలను మోసం చేసే ఘటనలు భారీగా పెరిగాయి. డిజిటల్ అరెస్ట్, ఖాతాలు బ్లాక్ అవుతాయంటూ భయపెట్టి డబ్బులు దోచుకునే స్కామ్‌లు సాధారణమయ్యాయి. ఈ నేపథ్యంలోనే వినియోగదారుల భద్రతను పెంచేందుకు ఈ కొత్త సేవను తీసుకొచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. తెలియని నంబర్ నుంచి కాల్ వచ్చినా, పేరు కనిపిస్తే జాగ్రత్తగా స్పందించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.నిఈ సేవకు సంబంధించిన వ్యవస్థకు 2025 అక్టోబర్‌లో అనుమతి లభించగా, నవంబర్ నుంచి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో దశలవారీగా అమలు జరుగుతోంది. 2026 మార్చి లేదా ఏప్రిల్ నాటికి దేశవ్యాప్తంగా 4జీ, 5జీ వినియోగదారులందరికీ ఈ సౌకర్యం అందుబాటులోకి రానుంది.నిప్రైవసీ అంశాలపైనా స్పష్టత ఇచ్చారు. ఈ సేవ డిఫాల్ట్‌గా ఆన్‌లో ఉంటుంది. అంటే మీ నంబర్ నుంచి ఇతరులకు కాల్ చేసినప్పుడు మీ పేరు కూడా కనిపిస్తుంది. అయితే వ్యక్తిగత గోప్యత కోరుకునే వారు తమ టెలికాం ఆపరేటర్‌ను సంప్రదించి పేరు కనిపించకుండా ఆప్షన్ తీసుకునే అవకాశం ఉంటుంది. కేవైసీ డేటాను కఠిన భద్రతా ప్రమాణాలతోనే ఉపయోగిస్తామని, దుర్వినియోగానికి అవకాశం ఇవ్వబోమని అధికారులు హామీ ఇస్తున్నారు.నిమొత్తంగా చూస్తే, స్పామ్ కాల్స్, డిజిటల్ మోసాలకు కళ్లెం వేసే దిశగా ఇది ఒక కీలక అడుగుగా భావిస్తున్నారు. త్వరలోనే ఫోన్ మోగగానే ఎవరు కాల్ చేస్తున్నారో స్పష్టంగా తెలిసే రోజులు రానున్నాయి.

## డైలాగ్ లేకుండానే గుండెల్లో వణుకు..




**హైదరాబాద్** డిఫరెంట్ కాన్సెప్ట్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు రవిబాబు మరోసారి ప్రేక్షకులను షాక్‌కు గురిచేశాడు. తన కొత్త సినిమాను అధికారికంగా ప్రకటిస్తూ విడుదల చేసిన గ్లింప్స్ సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. 'రేజర్' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఒక్క డైలాగ్ కూడా లేకుండా, కేవలం విజువల్స్ ద్వారానే భయాన్ని పుట్టించేలా రూపొందిన తీరు అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. కేవలం 45 సెకన్ల నిడివి ఉన్న ఈ గ్లింప్స్ పూర్తిగా డార్క్ థ్రిల్లర్ వాతావరణంలో సాగుతూ ప్రేక్షకుల గుండెల్లో వణుకు పుట్టించింది.నిగ్లింప్స్‌లో చేతులను నరికేయడం, శరీరాన్ని రెండు ముక్కలుగా కోయడం, కత్తితో తల నరికే దృశ్యాలు అత్యంత తీవ్రంగా చూపించారు. ఒక్క మాట పలకకుండానే కథ భావాన్ని అర్థమయ్యేలా విజువల్స్‌ను వినియోగించడం ఈ గ్లింప్స్ ప్రత్యేకతగా నిలిచింది. నేపథ్య సంగీతం, కెమెరా యాంగిల్స్, ఎడిటింగ్ కలిసి ఒక భీకరమైన అనుభూతిని కలిగించాయి. రవిబాబు తప్ప మరో నటుడి ముఖం స్పష్టంగా చూపించకపోయినా, చూపిన సన్నివేశాలు మాత్రం సినిమా టోన్ ఎంత డేంజరస్‌గా ఉండబోతోందో స్పష్టంగా సూచించాయి.నిడార్క్, వైలెంట్ థ్రిల్లర్ జానర్‌ను ఇష్టపడే ప్రేక్షకులకు 'రేజర్' గట్టిగా కనెక్ట్ అవుతుందనే అభిప్రాయం ఇప్పటికే వ్యక్తమవుతోంది. కథ, పాత్రలు, ఇతర నటీనటుల వివరాలను ఇంకా వెల్లడించకపోయినా, గ్లింప్స్‌తోనే సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా డైలాగ్‌లకు ఆస్కారం లేకుండా కేవలం దృశ్యాల ద్వారానే భయాన్ని పండించాలన్న దర్శకుడి ప్రయత్నం కొత్తదనాన్ని చాటుతోంది.నిఈ చిత్రాన్ని ఫ్లయింగ్ ఫ్రాగ్స్ సంస్థతో కలిసి సురేష్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. రెండు ప్రతిష్టాత్మక బ్యానర్లు కలిసి మరోసారి పనిచేయడం సినిమాపై నమ్మకాన్ని పెంచుతోంది. 'రేజర్'ను 2026 సమ్మర్‌లో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటుల జాబితాను వెల్లడించనున్నట్లు సమాచారం.నిఇప్పటికే అల్లరి, అనసూయ, నచ్చావులే, నువ్విలా, అమరావతి, అవును, ఆవిరి, క్రష్ వంటి విభిన్న కాన్సెప్ట్ సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రవిబాబు, ఈసారి కూడా పూర్తిగా కొత్త కోణంలో కథను చెప్పబోతున్నాడనే టాక్ వినిపిస్తోంది. గ్లింప్స్‌తోనే ఇంత సంచలనం సృష్టించిన 'రేజర్' సినిమా విడుదలయ్యాక ఎలాంటి ప్రభావం చూపిస్తుందో చూడాలని సినీ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

## రక్తంతో తడిసిన రెబల్ రూపం..




**హైదరాబాద్** ఇప్పటివరకు అమాయకత్వం, చిరునవ్వు, ఫీల్ గుడ్ పాత్రలతో ప్రేక్షకుల మనసులు గెలిచిన రష్మిక మందన్న ఒక్కసారిగా భయపెట్టే రెబల్ అవతారంలో దర్శనమిచ్చింది. 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంలో సున్నితమైన యువతిగా కనిపించిన ఆమె, ఇప్పుడు 'మైసా' చిత్రంలోని యాక్షన్ గ్లింప్స్‌తో సినీ వర్గాలను షాక్‌కు గురిచేసింది. నూతన దర్శకుడు రవీంద్ర పుల్లె తెరకెక్కిస్తున్న ఈ సినిమా నుంచి విడుదలైన గ్లింప్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారి చర్చకు దారితీసింది. ఇప్పటివరకు రష్మికను చూసిన విధానానికి ఇది పూర్తిగా భిన్నమైన రూపమని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు.నిగ్లింప్స్‌లో రష్మిక ఒళ్లంతా రక్తపు మచ్చలతో, తెగిపోయిన చేతి బేడీలతో, చేతిలో తుపాకీ పట్టుకుని కనిపించడం గాఢమైన ప్రభావాన్ని చూపించింది. కళ్లలో మండిపడే కోపం, ముఖంలో నిశ్చయాత్మకత, శరీర భాషలో తిరుగుబాటు భావన ఆమె పాత్ర తీవ్రతను స్పష్టంగా తెలియజేశాయి. గిరిజన తిరుగుబాటు యువతిగా రష్మిక ప్రెజెన్స్ ఒక్క ఫ్రేమ్‌లోనే ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈ గ్లింప్స్ చూస్తే ఇది సాధారణ యాక్షన్ చిత్రం కాదని, బలమైన భావోద్వేగాలు, పోరాటంతో నిండిన కథ అని అర్థమవుతోంది.నిగ్లింప్స్‌లో వినిపించే వాయిస్ ఓవర్ పాత్ర గంభీరతను మరింత పెంచింది. నేపథ్య సంగీతం యాక్షన్ సన్నివేశాలకు ప్రాణం పోసి, ప్రతి ఫ్రేమ్‌లో ఉత్కంఠను పెంచింది. విజువల్స్‌లో అడవుల నేపథ్యం, పోరాట దృశ్యాలు, రక్తంతో నిండిన వాతావరణం కథ టోన్‌ను బలంగా స్థాపించాయి. 'మైసా' అంటే గోండు గిరిజన భాషలో "అమ్మ" అని అర్థం. అన్యాయానికి ఎదురు నిలిచే ఓ సహజ నాయకురాలి కథగా ఈ చిత్రం రూపొందుతున్నట్లు తెలుస్తోంది. స్వేచ్ఛ, పోరాటం, తల్లి భావం, గిరిజన జీవన విధానం ఈ కథలో ప్రధానాంశాలుగా ఉండనున్నాయి.నిఅన్ ఫార్ములా ఫిల్మ్స్ పతాకంపై అజయ్, అనిల్ సయ్యపురెడ్డి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. రష్మికతో పాటు కీలక పాత్రలో తారక్ పొన్నప్ప నటిస్తుండగా, అతడి పాత్ర కూడా కథలో ముఖ్యమైన మలుపు తిప్పనుందని సమాచారం. ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని పలు భాషల్లో దేశవ్యాప్తంగా విడుదల చేయాలనే లక్ష్యంతో నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.నియాక్షన్ గ్లింప్స్ విడుదలతోనే 'మైసా'పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రష్మిక కెరీర్‌లోనే అత్యంత ఉగ్రంగా, తీవ్రమైన పాత్రగా ఇది నిలవనుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటివరకు చూడని ఈ రెబల్ అవతారంలో రష్మిక వెండితెరపై ఎలా విధ్వంసం సృష్టిస్తుందోనని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## 15 సిక్సర్లు, 16 ఫోర్లతో 190 పరుగులు..



**రాంచీ** బీహార్‌కు చెందిన యువ బ్యాట్స్‌మన్ వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్‌లో మరోసారి సంచలనం సృష్టించాడు. విజయ్ హజారే ట్రోఫీ వన్డే టోర్నీలో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతడు అద్భుతమైన బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లను పూర్తిగా నిర్వీర్యం చేశాడు. కేవలం 84 బంతుల్లోనే 190 పరుగులు చేసి ఔటైన వైభవ్ ఇన్నింగ్స్ మొత్తం పవర్ హిట్టింగ్‌తో నిండిపోయింది. అతడి బ్యాటింగ్‌లో 15 సిక్సర్లు, 16 ఫోర్లు ఉండటం విశేషం.నిటాస్ గెలిచిన బీహార్ జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగగా, ఓపెనర్‌గా వచ్చిన వైభవ్ తొలి బంతి నుంచే దూకుడుగా ఆడాడు. మరో ఓపెనర్ మంగళ్‌తో కలిసి తొలి వికెట్‌కు 158 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు శుభారంభం అందించాడు. ఆ తర్వాత కూడా అదే వేగాన్ని కొనసాగించిన వైభవ్ బౌలర్లపై ఎలాంటి కనికరం చూపకుండా బౌండరీల వర్షం కురిపించాడు. 36 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసిన అతడు, మరో 18 బంతుల్లో 150 పరుగుల మైలురాయిని దాటాడు. చివరకు జట్టు స్కోరు 261 వద్ద ఉన్న సమయంలో 190 పరుగుల వ్యక్తిగత స్కోరుతో నిష్క్రమించాడు.నిఈ ఇన్నింగ్స్‌తో 14 ఏళ్ల వయసులోనే లిస్టు ఏ క్రికెట్‌లో సెంచరీ చేసిన అతి పిన్న వయసు బ్యాటర్‌గా వైభవ్ రికార్డు సృష్టించాడు. అంతేకాదు, వన్డే ఫార్మాట్‌లో అతి తక్కువ బంతుల్లో 150 పరుగులు చేసిన ఆటగాడిగా మరో ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. డబుల్ సెంచరీ చేసే అవకాశం అతి తక్కువ తేడాతో చేజారినప్పటికీ, అతడి ప్రదర్శన దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది.నిఇటీవల ముగిసిన అండర్ 19 ఆసియా కప్‌లో కూడా సెంచరీతో ఆకట్టుకున్న వైభవ్, ఇప్పుడు సీనియర్ స్థాయి దేశవాళీ టోర్నీలోనూ అదే జోరును కొనసాగించడం విశేషంగా మారింది. తాజా సమాచారం ప్రకారం బీహార్ జట్టు 29 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 272 పరుగులు చేసి బలమైన స్థితిలో నిలిచింది. వైభవ్ సూర్యవంశీ ఈ తరహా ప్రదర్శనలతో భారత క్రికెట్ భవిష్యత్తులో ఒక పెద్ద పేరు కాబోతున్నాడన్న అంచనాలు మరింత బలపడుతున్నాయి.

## వన్డేల్లో బీహార్ వరల్డ్ రికార్డు..



**రాంచీ**విజయ్ హజారే ట్రోఫీ వన్డే టోర్నీలో బీహార్ జట్టు క్రికెట్ చరిత్రలో నిలిచిపోయే ఘనత సాధించింది. అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన లిస్ట్ ఏ మ్యాచ్‌లో నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి ఏకంగా 574 పరుగులు చేసి వరల్డ్ రికార్డు సృష్టించింది. లిస్ట్ ఏ వన్డేల్లో ఇదే అత్యధిక జట్టు స్కోరుగా నమోదైంది. గతంలో 2022లో ఇదే అరుణాచల్ జట్టుపై తమిళనాడు చేసిన 506 పరుగుల రికార్డును బీహార్ చెరిపేసింది.నిఈ చారిత్రక ఇన్నింగ్స్‌లో బీహార్ బ్యాటర్లు ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ మెరుపుల్లా ఆడి మ్యాచ్‌కు టోన్ సెట్ చేశాడు. కేవలం 84 బంతుల్లోనే 190 పరుగులు చేసిన అతడి ఇన్నింగ్స్‌లో 15 సిక్సర్లు, 16 ఫోర్లు ఉన్నాయి. తొలి బంతి నుంచే దూకుడుగా ఆడిన వైభవ్ 36 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి డబుల్ సెంచరీకి తృటిలో దూరమయ్యాడు. అతడు ఇచ్చిన ఊపును మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు మరింత ఉద్ధృతంగా కొనసాగించారు.నిఅయుష్ లోహరుకా కూడా సెంచరీతో చెలరేగిపోయాడు. 56 బంతుల్లో 8 సిక్సర్లు, 11 ఫోర్లతో 116 పరుగులు చేసి జట్టు స్కోరును వేగంగా ముందుకు నడిపించాడు. చివర్లో సకీబుల్ ఘని అయితే తుఫాన్ బ్యాటింగ్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. కేవలం 40 బంతుల్లోనే 12 సిక్సర్లు, 10 ఫోర్లతో 128 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతడి పవర్ హిట్టింగ్‌తో బీహార్ స్కోరు అసాధారణ స్థాయికి చేరింది.నిమూడు సెంచరీలు, అంతులేని బౌండరీల వర్షంతో బీహార్ ఇన్నింగ్స్ క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. చివరకు అరుణాచల్ జట్టుకు 575 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. వన్డే క్రికెట్ చరిత్రలోనే అరుదైన ఈ స్కోరు విజయ్ హజారే ట్రోఫీని మరోసారి వార్తల్లో నిలిపింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com